ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహ బూబ్‌నగర్, జనవరి 28: రోడ్డుపై ట్రాఫిక్ నిబంధనలు ఎవ్వరు అతిక్రమించిన చట్టం తనపని తాను చేస్తుందని మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జాతీయ రోడ్డు మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవా ణా శాఖ, వెస్టర్న్ ఆంధ్ర టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ము ఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అత్యవసర పరిస్థితిలో కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఉమ్మడి జిల్లా ట్రాన్స్‌పోర్టు కమిషనర్ కిషన్ మాట్లాడుతూ ప్రతి బ్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల జాగ్రత్తలపై కరపత్రాలను ఎమ్మెల్యే, డీటీసీ చేతులు మీ దుగా ఆవిష్కరించారు. సమావేశంలో మో టార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ రఘు కుమార్, వాసుదేవ్ రావు, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, ట్రాఫిక్ సీఐ భగవంత్ రెడ్డి, వన్ టౌన్ సీఐ అప్పయ్య పాల్గొన్నారు.

ఏర్పాట్లు చేయాలి

పాలమూరు, జనవరి 28 : మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 7 నుంచి మార్చి 16వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మంగళవారం జిల్లా అధికారుల సమీకృత కార్యాలయంలోని సమావేశ మందిరంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఎస్పీ జానకిలతో సమీక్ష నిర్వ హించి మాట్లాడారు. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు అని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు, మన్యంకొండ ఆలయ కమిటీ చైర్మన్ మధుసూదన్‌కుమార్, డీఆర్డీవో రవికుమార్, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులు, చట్టాలపై అవగాహన

మాట్లాడుతున్న లీగల్ అడ్వైజర్ కవిత

మక్తల్, జనవరి 28: బాల్యంలో చదు వుకోవాల్సిన పిల్లలు పనిలో పెడితే చట్టరీత్యా నేరమని చైల్డ్ లేబర్ జిల్లా పరిర క్షణ వివాహ అధికారి తిరుపతయ్య సూచించారు. మంగళవారం మక్తల్ కిరాణం ఆల్ మార్చెంట్ అసోసి యేషన్ భవనంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల హక్కుల పరిరక్షణ సమావే శంలో అసోసి యేషన్ స భ్యులను ఉద్దేశించి మాట్లా డారు. బాల్యం లో చదువుకోవాల్సిన పిల్లలను తల్లిదండ్రు లు పనిలో పెడితే వారికి, చదువు నేర్పించాలని తల్లిదం డ్రులకు అవగాహన కల్పించి పిల్లలను పనిలో పెట్టుకోరాదని సూచించా రు. పిల్లలకు బాల్యవివాహాలు చేస్తే అనా రో గ్య సమస్యల బారిన పడతారని పేర్కొన్నా రు. బడి మానేసిన, పనిలో ఉన్న పిల్లల విషయాలను 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి విషయాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు. 18ఏండ్లలోపు పిల్లల ను పనిలో పెట్టు కుటే చట్టబద్ధమైన చర్య లు తీసుకోన్నుట్లు లీగల్ అడ్వైజర్ కవిత పే ర్కొన్నారు. ఆడ పిల్లలపై ఎవ రైా దురుసు గా వ్యవహరిస్తే పోక్సో యాక్ట్ ప్రకారం వా ళ్లపై కఠిన మైన చర్యలు తీసుకోనున్నట్లు పే ర్కొన్నారు. బడీడు పిల్లలందరూ బడిలో ఉండే విధంగా ప్రతిఒక్కరూ చర్యలు చేపట్టాలని సూచించారు. సమావే శంలో స్త్రీ, శిశుసంక్షేమ సిబ్బంది నర్సింహులు, విజ య్, కిరాణం మక్తల్ పట్టణ ప్రెసి డెంట్ ర వి, అధ్యక్షుడు రఘుప్రసన్నభట్, అసోసి యేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిందితుడికి ఏడేండ్ల జైలుశిక్ష

నారాయణపేట, జనవరి 28: విద్యార్థిని వేధింపులకు గురిచేసి ఆమె మృతికి కారణమైన నిందితుడికి 7 ఏండ్ల కారాగార శిక్ష, రూ.20,200 జరిమానా విధిస్తూ మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి, అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వింధ్యానాయక్ తీర్పునిచ్చారు. తిమ్మప్ప రెండో కూతురు మహ బూబ్‌నగర్‌లోని ఓ కళాశాలలో చదు వుకుండగా మరికల్ మండలం కన్మనూర్‌కు చెందిన యువకుడు తెలుగు వంశీ ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేశాడు. గతంలో ఆ అమ్మాయితో స్నేహంగా ఉండి తీసుకున్న ఫొటోలను ఊర్లో అందరికి చూయిస్తానని, సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని, విద్యార్థిని కోచింగ్ సెంటర్ వెళ్తుండగా.. బస్టాండ్ వద్ద మానసిక, శారీరకంగా వేధిం పులకు గురి చేశాడు. అయితే 13.9.2017న విద్యార్థిని తన ఇంట్లో అర్ధరాత్రి అందరూ నిద్రపోతుండగా పంట పొలాలకు తెచ్చిన పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు మహ బూబ్‌నగర్ జనరల్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటనపై అమ్మాయి తండ్రి తిమ్మప్ప మరికల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై జములప్ప కేసు నమోదు చేసుకోగా అప్పటి సీఐ శ్రీకాంత్‌రెడ్డి విచారణ చేపట్టారు. ప్రస్తుత సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్సై రాములు ఆదేశాల మేరకు మంగళవారం కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కృష్ణయ్యగౌడ్, సీడీవోలు వీరప్ప, హన్మంతు, శ్రీధర్ సాక్షులను ప్రవేశపెట్టారు. సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్ నింది తుడికి 7ఏండ్ల జైలు శిక్ష, రూ.20,200 జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీసు అధికారులకు త్వరలో రివార్డు ఇవ్వనున్నట్లు ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Md. Gousuddin S/o Md. Yousufuddin, aged 35 years, Occ: Driver, R/o H.No.27-315, Firoznagar, Badepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాంఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనభా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు పెద్దూర్లో ఆస్తిని తనభా పెట్టుకొని అప్పును మంజూరు చేయురు. తరువాత పద్ధతి ఆక్షేపణలు చెల్లవేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house open plot No.28 part and 36 part, total extent 113.07 Sq.yards, equivalent to 94.52 Sq.mts, in Sy.No.175, situated within the limits of Badepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist..
Bounded by: East: Land of Goverdhan Reddy, **West:** Road, **North:** Rice mill of P. Narayana Reddy, **South:** Plot No.28 part and 36 part.

K. CHANDRA MOULI, B.Com, LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

- మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి
- అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

నవాబ్‌పేట కేజీబీవీలో వంట గదిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

నవాబ్‌పేట, జనవరి 28 : విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెంపొందించాలని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ కేజీబీవీ టీచర్లకు సూచించారు. నవా బ్‌పేట మండల కేంద్రంలోని కేజీబీవీని ఆయన మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదుల్లో తిరిగి విద్యార్థుల విద్యాప్రమాణాలను పరి శీలించారు. అనంతరం వంటగదిని పరిశీలించారు. టీచర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగ తులు నిర్వ హించాలని, మెరు గైన ఫలితాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని, విద్యార్థుల ఆరోగ్య విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. అలాగే ప్రభుత్వ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న ఓపీ సేవలు, మందుల పంపిణీ తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. పాడుబడ్డ పాత దవా ఖాన భవనాన్ని తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరామ్‌నాయక్, డీటీ గాయత్రి, ఎంపీవో భద్రునాయక్, వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, ఆర్ఐ కిర ణ్‌కుమార్ పాల్గొన్నారు.

జడ్చర్ల కోర్టు ఏజీపీగా భాస్కర్‌రెడ్డి

భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న జడ్చర్ల న్యాయవాదులు

జడ్చర్ల, జనవరి 28 : జడ్చర్ల కోర్టు ప్రభుత్వ అదనపు ప్లీడరుగా భాస్కర్‌రెడ్డి నియామకమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం భాస్కర్‌రెడ్డిని ఏజీపీగా నియ మించింది. ఆయన ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగనున్నారు. ఏజీపీ ప్రభుత్వానికి సంబం ధించిన కోర్టు కేసులను మాసుకోవడానికి భాస్కర్‌రెడ్డిని నియ మించారు. జడ్చర్ల సీనియర్ న్యాయవాది భాస్కర్‌రెడ్డికి ఏజీపీ రావడం పట్ల జడ్చర్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం జడ్చర్ల బార్ అసోసి యేషన్ హాల్‌లో బార్‌అసోసియేషన్ అధ్య క్షుడు జంగయ్య ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి, న్యాయవాదులు మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కరీం, మాలిక్, ఇష్తేకా రోడ్డీన్, రాములు, రమేశ్, పాండు, తిరుపతి, ఉన్నారు.

లింగనిర్ధారణ పరీక్షలు నేరం

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి

నారాయణపేట, జనవరి 28: దవాఖానల్లో లింగనిర్ధారణ పరీ క్షలు చేయడం నేరమని డీఎం హెచ్‌వో సౌభాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పట్టణ శివారులోని డీఎం హెచ్‌వో కార్యాలయంలో మంగళవారం పీసీ, పీఎన్ డీటీ యాక్ట్, సెక్స్ రేషియోపై చర్చించారు. ఆడ శిశువులపై లింగవివక్ష మాపరాదన్నారు. లింగ నిర్ధారణ గురించి ఎవ రైా అడిగితే పీసీ, పీఎన్ డీటీ యాక్ట్ 1994 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మేనరికపు వివా హాల వల్ల లోపాలతో ఉన్న శిశువులు, అనా రోగ్య సమస్యలతో కూడిన శిశువు తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే అబార్షన్ చేయాల్సి ఉంటుందన్నారు. ఆడపిల్ల పడుతుందని అబార్షన్ చేయిం చకోవడం నేరమన్నారు. సోషల్ వర్కర్ హేమమ్మ మాట్లాడుతూ.. మగవారితో సమానంగా ఆడపిల్లలకు గౌరవం ఇవ్వాలన్నారు. స్త్రీలకు జరిగే న్యాయ పర మైన సమస్యలను పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి కేసులు వేయకుండా సఖి సెంటర్‌కు వెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్ఎన్ పీవో శైలజ, గైనకాలజిస్ట్ అమిత, ఎంపీహె చ్ఈవో గోవింద రాజు తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా : తప్పిన ప్రమాదం

బాలానగర్, జనవరి 28 : జాతీయ రహదారిపై బాలానగర్ మండల కేంద్రంలో కారు బోల్తాపడి తృటిలో ప్రమాదం తప్పింది. మంగళవారం సాయంత్రం ఓ కారు జడ్చర్ల వైపు వెళ్తుండగా వెనకే వస్తున్న లారీ కారును ఢీకొ ట్టింది. ఈ ఘటనలో కారు బోల్తాపడి రహదారి పక్కన ఉన్న ఇనుప కంచెను తాకి ఆగిపోయింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

దుండగులను శిక్షించాలి

ఊట్కూర్, జనవరి 28 : మద్దూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సరస్వతి మాతను కించపరిచే విధంగా మాట్లాడిన దుండగులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం అఖిల భరత అయ్యప్ప సేవా సమితికి చెందిన పలు వ్రు సభ్యులు ఎస్సై కృష్ణంరా జుకు ఫిర్యాదు చేశారు. హిందు వ్రు మనో భకాలు దెబ్బతినే విధంగా సరస్వతి మాతను అవహేళన చేయడం దర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. తక్షణమే నింది తులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భరత్, భానుప్రకాశ్, రమేశ్, రణ జీత్, అరుణ్, హరిహర ఉన్నారు.

మరికల్‌లో..

మరికల్, జనవరి 28 : మద్దూర్ మండల కేంద్రంలో జనవరి 26న అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ నాయకులు మరికల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాముకు ఫిర్యాదు చేశారు. చదు వ్రు తల్లి సరస్వతి దేవిని కించిన పరిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో అనిల్‌కుమార్‌రెడ్డి, కుమ్మరిరాజు, చెన్నయ్య, నరేశ్‌కుమార్, శ్రీరాం ఉన్నారు.

విజయవంతం చేయాలి

హన్వాడ, జనవరి 28 : ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబా ద్‌లో నిర్వహిస్తున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతుకలు పేరుతో చేపట్టిన కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క మాదిగ బిడ్డ డప్పుతో రావాలన్నారు. 30ఏళ్లు నుంచి నిరంతర పోరాటంతో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్య క్షుడు అంజన్న ఉన్నారు.

లేఖ రాసిన వారికి మాపార్టీకి సంబంధం లేదు

- బీఆర్ఎస్ రాజాపూర్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్

జడ్చర్ల, జనవరి 28 : జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి మావో యిస్టుల పేరుతో ఉత్తరాలు రాసిన వారు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారని అంటున్నారని, కానీ వారు మాపార్టీకి సంబంధించిన వారు కాదని, ఎన్నికల సమయంలో వచ్చి ఉండవచ్చు కాని ఎన్నికల తర్వాత ఇప్పటివరకు తమ వద్దకు వారు వచ్చింది లేదని, వారికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కూడా లేదని బీఆర్ఎస్ రాజాపూర్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉత్తరాల విషయమై ఇటీవల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి జడ్చర్లలో విలేకరులతో మాట్లాడుతూ తనకు మావో యిస్టుల పేరుతో వచ్చిన ఉత్తరాలు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రాశారని, ఇందులో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రమేయం ఏమిలేదుకాని ఇంటువంటి వారిని ఎంకరేజ్ చేయొద్దు అని వారిపై పార్టీ పరమైన చర్యలు చేపట్టాలని అనడం జరిగిందన్నారు. ఈ విషయంలో తాము ప్రతిక ప్రకటన ద్వారా తెలియ జేయునది ఏమనగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కాని, బీఆర్ఎస్ పార్టీ వారు గాని ఎప్పుడు కూడా అలాంటి వారికి మద్దతు తెలుపమని పేర్కొన్నారు. మొదటి ఉత్తరం స్థానికులే రాసినారని పోలీసులు గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్ చేశారని, ఆ ముగ్గురికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం లేదని పేర్కొన్నారు. వారికి మా మద్దతు ఎప్పుడు ఉండదన్నారు.

అదేవిధంగా రెండో ఉత్తరం రాసిన వారిని కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరమన్నారు. ఒక వేళ పోలీసు వారు గుర్తించిన వారిలో బీఆర్ఎస్ పార్టీవారు ఉంటే వారిని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరుగుతుందని శ్రీశైలంయాదవ్ పేర్కొన్నారు. ప్రతి దానికి బీఆర్ఎస్ పేరు చెప్పడం సరికాదన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 28: ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ పరీ క్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు మహబూ బ్‌నగర్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఏ.స్వప్న మంగళవారం తెలిపారు. మహబూ బ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలకు చెందిన అర్హులైన అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణను సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 9వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో www.tgbcstudycircle.cgg.gov.in ద్వారా దర ఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00ల క్ష లోపు ఉండాలన్నారు. ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజ ర్వేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని, ఎంపికైన అభ్యర్థులకు ఫిబ్రవరి 12 నుంచి 14వ తేదీ వరకు సర్టిఫికెట్ వెరి ఫికేషన్ ఉంటుందన్నారు. 75శాతం తరగ తులకు హాజరై అభ్యర్థులకు నెలకు రూ.1500లు స్టైఫండ్, బుక్‌ఫండ్ కింద ఇవ్వబడునని అన్నారు. గతంలో కోచింగ్ తీసుకున్న అభ్యర్థులు అనర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రం మెట్టుగడ్డలోని ప్రభుత్వ బీఈడీ కళాశాల ఆవరణలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఆఫీస్ వేళల్లో సంప్రదించాలని పేర్కొన్నారు.

టీడీసీఏ క్రికెట్ టోర్నీలో సెమిస్‌కు చేరిన ఉమ్మడి జిల్లా జట్టు

క్రీడాకారులను అభినందిస్తున్న నాయకులు

మహ బూబ్‌నగర్ అర్బన్, జనవరి 28 : హైదరాబాద్‌లో తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్ -17 అంతర్ జిల్లా టీ -20 క్రికెట్ టోర్నీలో ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా జట్టు సెమి ఫైనల్స్‌కు చేరింది. మంగళవారం దోమలగూడ గ్రౌండ్‌లో మెదక్ జట్టుతో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో జిల్లా జట్టు 33 పరుగుల తేడాతో విజయం సాధించి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన జిల్లా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 178 పరుగులు చేసింది. జట్టులో రవి తేజ 61 బంతుల్లో 11 పోర్లుతో 82 పరుగులు చేసి నాటౌ ట్గా నిలిచాడు. అనంతరం బ్యాటిం గ్‌కు దిగిన మెదక్ జట్టు 9 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. జిల్లా బౌలర్లు రవి తేజ 2, రాంచరణ్ 2 వికెట్లు తీశారు.

ఉమ్మడి జిల్లా జట్టుకు అభినందన..

టీడీసీఏ క్రికెట్ టోర్నీలో సెమి ఫైనల్స్‌కు చేరిన ఉమ్మడి జిల్లా జట్టును జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నారాయణపేట్ మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథార్టీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివ సేనారెడ్డి, టీడీసీఏ చైర్మన్ వెంక ట్రెడ్డి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఫైనల్‌కు చేరి విజయం సాధించాలని టీడీసీఏ కన్వీనర్ నవీన్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, కోచ్ నవాజ్, రియాజ్ ఆకాంక్షించారు.

పోలీసు గేమ్స్‌కు ఎంపికైన సిబ్బందికి స్పోర్ట్స్ కిట్ అందజేత

సిబ్బందికి స్పోర్ట్స్‌కిట్ అందజేస్తున్న డీఐజీ చౌహాన్, ఎస్పీ జానకి

మహ బూబ్‌నగర్, జనవరి 28 : 3వ తెలంగాణ పోలీసు, స్పోర్ట్స్ మీటీకి ఎంపికైనా జోగు ళాంబ జోన్ 7 జోనల్ టీమ్ క్రీడాకారులకు ట్రాక్ సూట్లు, షూస్‌లను జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ అందజేశారు. మంగళవారం డీఐజీ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఆయన ఎస్పీ జానకితో కలిసి మహిళ పోలీసు అభ్యర్థులను అభినందించి కిట్‌ను అంద జేశారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ 20 ఈవెంట్లలో ఎం పికైన 87 మంది పోటీదారులు వివిధ క్రీడల్లో తమ ప్రతి భను ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో తమ జోన్‌కు గౌరవాన్ని తీసుకురావ డానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు.

రాష్ట్రస్థాయి టోర్నీలో విజేతగా నిలవాలి

క్రీడాకారులను అభినందిస్తున్న శారదాబాయి

మహబూ బ్‌నగర్ అర్బన్, జనవరి 28 : మెద క్‌లో బుధవారం నుంచి 31వ తేదీ వరకు జరిగే ఏజీఎఫ్ అండర్ -14 విభాగం రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్న మెం ట్‌లో పాల్గొనే ఉమ్మడి జిల్లా బాలుర జట్టు మంగళవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ శారదాబాయ్, పీడీ వేణుగోపాల్ అభినందించారు. సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్లు మెరు గైన ప్రతిభ కనబరిచి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ధన్వాడ, జనవరి 28 : ఈనెల 29 నుంచి 31వ తేదీ వరకు మెదక్ జిల్లా తుఫాన్‌లో నిర్వ హించే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ బాలిబాలికల అండర్-14 జట్టులో ఉమ్మడి పాల మ్రు జట్టుకు ధన్వాడ మండలంలోని కొండా పూర్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు సైదులు, కార్తీక్, అభిరామ్, వెంక ట్రేలు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. ఎంపిక పట్ల, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్య, కోచ్ రామ్మోహన్‌గౌడ్ హర్షంవ్యక్తం చేశారు.

అడ్డాకులలో..

మూసాపేట(అ డ్డాకుల), జనవరి 28 : మండలంలోని కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎస్ జీఎఫ్ ఆటల పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో కురు ముర్తి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అంజలి, ప్రవ ళిక, 7వ తనగతి చదు వ్రుతున్న సాయితేజ, జుబేర్‌లు రాష్ట్ర స్థాయి ఎస్ జీఎఫ్ అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయనతో పాటు పీఈటీ నాగమణి అభినందించారు.

అధికారం లేకపోయినా అండగా ఉంటాం..!

మూసాపేట(అడ్డాకుల), జనవరి 28 : అధికారం లేకపో యినా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటామని అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ రాజ శేఖర్‌రెడ్డి చెప్పారు. అడ్డాకుల గ్రామానికి చెందిన చాకలి రాజు ఇటీవల పక్షవాతానికి గురై మంచం పట్టి చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసి అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, బాలరాజు, మహేశ్‌యాదవ్, శ్రీరాములు, శ్రీనివాస్ యాదవ్, పురేందర్‌రెడ్డి, రమేశ్, వెంకటేశ్, జహం గీర్‌గోరి, శ్రీధర్ యాదవ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

జడ్చర్ల, జనవరి 28 : మండలంలోని కిష్టారం మాజీ సర్పంచ్ నర్సింహులు సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ మంగళవారం కిష్టారం గ్రామానికి చేరుకొని నర్సింహులు పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివా ళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

బాధిత కుటుంబానికి ఎల్ వోసీ అందజేత

భూత్పూర్, జనవరి 28 : మండలంలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన కూకుంట్ల రవికుమార్‌రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ నీమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులను నీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి రూ.లక్షా70వేల ఎల్ వోసీని అంద జేశారు.

నర్సరీలో డీఆర్డీడీవో తనిఖీ

ధన్వాడ, జనవరి 28 : మండల కేంద్రంలోని నర్సరీని మంగళవారం నారాయణపేట డీఆర్డీడీవో మోగులప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిత హరం కార్యక్రమానికి ప్రభుత్వం గ్రామాలకు విధించిన లక్ష్యం మేరకు మొక్కలను అందుబాటులో ఉంచి వాటికి ప్రతిరోజు రెండు పూటల నీరుపోయాల